



నేటి దినపత్రిక

# సూర్య

గుంటూరు పల్నాడు

www.suryaa.com

మంగళవారం 04 నవంబర్ 2025 - పేజీలు 8


975 మందిని గుర్తించి 320 మందికి మాత్రమే కిట్లు అందజేత..
గత నెల 30వ తేదీన 1503 పునరావస కేంద్రాల్లో 453 కుటుంబాలకు చెందిన 9451 కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందించింది. ఈ సంఖ్య రోజురోజుకు పెరుగుతూ వచ్చింది. ఇప్పటివరకు మత్స్యశాఖ పరిధిలో తుఫాన్ బాధిత కుటుంబాలుగా 975 మందిని గుర్తించగా వారిలో 320 మందికి మాత్రమే బియ్యం, పప్పు, ఆయిల్, ఇతర వస్తువులతో కూడిన నిత్యవసర కిట్లు అందజేయడం జరిగింది. మిగిలిన 652 మందికి ఇంకా అందించాల్సి ఉంది. వీరందరికీ ప్రభుత్వం అందించిన నిత్యవసర సరుకుల కిట్లు ఎప్పుడు అందుతుందో వేచి చూడాల్సిందే.

### తుఫాన్ బాధిత మత్స్యకార కుటుంబాలు

# అందరికీ న్యాయం చేస్తాం



- 652 మంది మత్స్యకార కుటుంబాలు అర్జీలు పెట్టారు
- కలెక్టర్ సూచనల మేరకు అర్హులందరికీ న్యాయం జరుగుతుంది
- జిల్లా మత్స్యశాఖ అధికారి పిఎన్ కిరణ్ కుమార్

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లాలోని నది, సముద్ర పరిహార ప్రాంతాలలో మోంథా తుఫాను కారణంగా నష్టపోయిన మత్స్యకారుల కుటుంబాల వారందరికీ పూర్తి స్థాయిలో ఇంకా న్యాయం జరుగలేదు. ఇప్పటికే రాష్ట్ర సివిల్ సప్లై శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారీయా చేతుల మీదుగా తొలివిడతగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిత్యవసర సరుకుల కిట్లను అందజేసినప్పటికీ ఇంకా మత్స్యకారులకు అనుబంధంగా ఉన్న మరికొన్ని కుటుంబాలు, పలురకాల సొసైటీలు చెందిన బాధిత కుటుంబీకులు ఇంకా ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు. గుంటూరు జిల్లా వ్యాప్తంగా మోంథా తుఫాను కారణంగా ఆరు మండలాలకు చెందిన మత్స్యకార కుటుంబాల వారు, వీరికి అనుసందంగా ఉన్న పదిరకాల సొసైటీల వారు నష్టపోయి ఉన్నారు. వీరందరికీ తొలివిడతలోనే నిత్యవసర సరుకుల కిట్లను ప్రభుత్వ అందజేయడంలో విఫలమైంది. తుఫాను సహాయక చర్యలలో తలమునకులైన అధికార యంత్రాంగం అందరినీ ఒకేసారి గుర్తించడంలో కొంత మెరుగు విఫలమైందని చెప్పాల్సి ఉంటుంది. ఈ విధంగా సత్వర సాయంగా ప్రభుత్వం అత్యవసర పరిస్థితుల్లో భాగంగా తుఫాను కారణంగా బాగా ఎఫెక్ట్ అయిన అతి కొద్దిమంది మత్స్యకార కుటుంబాల వారికి ఉన్నపళంగా సహాయ సహకారాలు అందించడం జరిగింది.

2 లో

## న్యాయం కోసమే ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### ఎస్పీ వకుల్ జిందాల్

గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్: జిల్లా ప్రజలకు సులభంగా న్యాయం అందించటం కోసమే ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పి వకుల్ జిందాల్ తెలిపారు. గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలోనీ కాన్ఫరెన్స్ హాల్ నందు సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో పాల్గొని జిల్లా ప్రజల నుండి వచ్చిన వివిధ ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్లో మాట్లాడి ప్రజా సమస్యలపై త్వరితగతిన స్పందించి, నిర్ణీత గడువులోగా చట్ట పరమైన పరిష్కారం చూపాలని అన్ని పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజల అర్జీలు పునరావృతం కాకుండా, ఒక్కసారి వచ్చిన ఫిర్యాదును పూర్తి స్థాయిలో విచారించి, చట్ట పరిధిలో పరిష్కారం చూపేవిధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజల సమస్యల

మిగతా 2 లో..

## సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరవేయాలి

### శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వములో అందిస్తున్న సంక్షేమ పథకాలను నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తీసుకెళ్లడానికి కృషి చేయాలని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం పట్టణంలోని 8 వ వార్డు నాయకులతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ వార్డు ప్రజల నుంచి వచ్చిన గృహ, పింఛన్ దరఖాస్తులను పరిష్కరిస్తామన్నారు. ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన నాయకులదే అన్నారు. ప్రతి వార్డును అభివృద్ధి పదములోకి తీసుకొచ్చేందుకు నిధులు సమీకరించి కృషి చేస్తానన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను నాయకులు, కార్యకర్తల ద్వారా అడిగి తెలుసుకున్నారు . నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని , ఏ సమస్య వచ్చినా నేరుగా వచ్చి సంప్రదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు దరువూరి నాగేశ్వరరావు ,మాజీ మున్సిపల్ చైర్మన్ రామస్వామి ,ఇతర నాయకులు తదితరులు ఉన్నారు.



### కంపోస్ట్ యార్డులా మారుతున్న

# దుండిపాలెం డొంక రోడ్డు..!



### రోడ్డు పొడవునా కొబ్బరి బొండాలు, ఇంటి నిర్మాణ వ్యర్థాలు పట్టించుకోని అధికారులు

**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి పట్టణం నుండి శాూవెళ్లే డొంక రోడ్డు కొబ్బరి బొండాలు, ఇ%శీ%టి నిర్మాణ వ్యర్థాలతో కంపోస్టు యార్డులా తయారవుతుంది. పట్టణంలో కొబ్బరి బోండాలు విక్రయించే విక్రయదారులు బండ్ల పైన వీధుల వెంబడి తిరుగుతూ కొబ్బరి బొండాలను అమ్మేవారు కొబ్బరి బొండాల ను దుండిపాలెం డొంక రోడ్డు వెంబడి గుట్టలు, గుట్టలుగా పోస్తున్నారు. తాగేసిన కొబ్బరి బొండాలలో

2 లో

### స్పోర్ట్స్ టీచర్ గోపిపైన చర్యలకై

## కలెక్టర్‌కు ఫిర్యాదు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం రిప్లై స్కూల్లో పిఈటి టీచర్ గా పని చేసిన ఎం.గోపి ఆకృత్యాలపై వెంటనే విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు నాకు రావాల్సిన సర్టిఫికెట్లను వెంటనే ఇప్పించాల్సిందిగా విద్యార్థిని షేక్ జాస్మిన్ ఆమె తల్లి షేక్ అఫిదాతో కలిసి సోమవారం గుంటూరు జిల్లా కలెక్టర్ నిర్వహించిన ప్రజా సమస్యల వేదికలో ఫిర్యాదు చేశారు. వ్యాయామ ఉపాధ్యాయుడు గోపి ప్రస్తుతం కాకాని మండలం వెనిగండ్ల గ్రామంలోని హైస్కూల్లో విధులు నిర్వహిస్తున్నాడని తెలిపారు. కర్లపాలెం వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేసిన అక్కడ పదవ తరగతి విద్యార్థులకు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు రావడానికి ఎక్కువగా అవకాశం ఉందన్న స్పోర్ట్స్ లో ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి పాల్గొనాలని, అలా పాల్గొంటే

మిగతా 2 లో..

# తుఫాన్ బాధిత మత్స్యకార కుటుంబాలు అందరికీ న్యాయం చేస్తాం



మొదటి పేజీ తరువాయి

**జిల్లాలో తుఫాన్ ఎఫెక్ట్ 6 మండలాలు ఇవే..**

గుంటూరు జిల్లాలో మోంథా తుఫాను కారణంగా కృష్ణా రివర్ పరివాహక ప్రాంతాల పరిధిలో ఆరు మండలాలుకు చెందిన మత్స్యకార కుటుంబాల వారు నష్టపోయి ఉన్నారు. ఈ మండలాలలోనూ ముఖ్యంగా రాజధాని ప్రాంతంలోని మూడు మండలాల్లో ఉండడం గమనార్హం. రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు, తాడేపల్లి,తాడికొండ మండలాలు ఉండగా కొల్లిపర, దుగ్గిరాల తో పాటు ఈ ఐదు మండలాల మత్స్యకారుల తెచ్చే మత్స్య సంపదను గుంటూరులోని లైసెన్స్ హోల్డర్ మత్స్యకారులు ( వెండర్స్) కొనుగోలు అమ్మకాలు చేస్తూ ఉంటారు. వీరిని నమ్ముకుని మహిళా మత్స్య సహకార సంఘం సంఘంగా మరి కొంత మంది మహిళలు ఏర్పడి మత్స్య సంపదను శుభ్రం చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. వీరందరూ తుఫాన్ కారణంగా పని దినాలతో పాటు ఆదాయాన్ని కోల్పోవాల్సి వచ్చింది.

**మండలాల వారిగా నష్టపోయిన మత్స్యకారుల వివరాలు**

తుళ్లూరు మండలంలో 188 మంది మత్స్యకారులను గుర్తించగా 29 మందికి మాత్రమే ఇట్లు అందజేయడం జరిగినది. ఇంకా 1509 మందికి కిట్లు అందజేయాల్సి ఉంది. తాడేపల్లి మండలం పరిధిలో 250 మందిని గుర్తించగా ఒక్కరికి కూడా కిట్లు అందలేదు. తాడికొండ మండలం పరిధిలో 71 మంది మత్స్యకారుల కుటుంబాలు బాధ్యతలుగా ఉన్నారని గుర్తించగా వారిలో ఒక్కరికి కూడా కిట్లు అందజేయలేదు. ఇక కొల్లిపర మండలంలో 108 మంది మత్స్యకారులను గుర్తించగా 44 మందికి మాత్రమే కిట్లు అందాయి ఇంకా 64 మందికి తిట్లు అందజేయాల్సి ఉంది. దుగ్గిరాల మండలంలో 239 మందిని గుర్తించగా వారిలో ఒకరికి కూడా ప్రభుత్వ సహాయం ఇంకా అందలేదు. గుంటూరులో మహిళా మత్స్యకార సంఘం తరపున వండర్స్ కు అలాగే మత్స్య సంపదను శుద్ధి చేసే వృత్తిని ఎంచుకున్న మహిళలను కలుపుకుని మొత్తంగా 123 మందిని గుర్తించగా వావిలా ఒక్కరికి కూడా ప్రభుత్వ సహాయం అందలేదు. ఈ విధంగా 975 మందికి గాను 325 మందికి మాత్రమే సహాయం అందగా 652 మందికి ప్రభుత్వ సాయం ఇంకా అందాల్సి ఉంది.

## కలెక్టర్ ఆదేశాల మేరకు అర్హులందరికీ కిట్లు అందజేస్తాం

**జిల్లా మత్స్యశాఖ అధికారి కిరణ్ కుమార్**



గుంటూరు జిల్లా వ్యాప్తంగా పలు దఫాలుగా వచ్చిన అన్ని అర్జీలను పరిశీలించామని, తుఫాన్ బాధ్యత మత్స్యకారులకు, వారికి అనుబంధంగా ఉన్న మొత్తం 650 మందికి ఇంకా మత్స్యకారుల కు సంబంధించిన నిత్యవసర తిట్లు అందజేయాల్సి ఉందని జిల్లా మత్స్యశాఖ అధికారి కిరణ్ కుమార్ సూర్య ప్రతినిధితో వెల్లడించారు. తాము గుర్తించిన వారిని అలాగే తమకు అర్జీలు అందించిన వారిని పరిశీలించి జిల్లా కలెక్టర్కు నివేదిక పంపించడం జరిగిందన్నారు. వారి ఆదేశానుసారం అర్హులైన ప్రతి మత్స్యకార కుటుంబానికి ప్రభుత్వం సాయంగా అందిస్తున్న నిత్యవసరకుల కిట్లు అందజేయబడుతుందని వారు స్పష్టం చేశారు. ఈ కిట్లలో 50 కేజీల రైస్ ఒక కేజీ కందిపప్పు, ఉల్లిగడ్డలు ఒక కేజీ ఆయిల్ ఒక కేజీ పంచదార ఒక కేజీ టమాటాలు ఒక కేజీ ఇలా అన్నీ కలిపి ఒక కిట్టుగా ఏర్పాటు చేసి అందజేయడం జరుగుతుందని ఆయన వెల్లడించారు.

# క్రీడలను ప్రోత్సహించేది కూటమి ప్రభుత్వం మాత్రమే

**గుంటూరు, మేజర్ న్యూస్:** క్రీడలను ప్రోత్సహించేది కూటమి ప్రభుత్వం మాత్రమేనని తెలుగు విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాయపాటి అమృతరావు స్పష్టం చేశారు. గుంటూరు జిల్లా కబడ్డీ జట్టుకి 35వ సబ్ జూనియర్ బాల బాలికల (అండర్ 16) ఎంపికైనా వారికీ అమృతరావు సోమవారం శు భాకాంక్షలు అందించి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అమృతరావు మాట్లాడుతూ...ఈ నెల 7 నుంచి 8 వరకు జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలో గుంటూరు జిల్లా జట్టు విజయం సాధించాలి అని ఆకాంక్షించారు. గత ప్రభుత్వం క్రీడలను పూర్తిగా విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడాకారులకు తగిన గౌరవం కూటమి ప్రభుత్వంలో లభిస్తుందని అన్నారు. అదేవిధంగా ఆదివారం జరిగిన ఇండియా %జ% సౌతాఫ్రికా ఫైనల్ మ్యాచ్ ను మహిళలు విక్షించే విధంగా ప్రభుత్వం ఎల్ఈడి తెరలను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. దీనిబట్టి క్రీడాకారులపై కూటమి ప్రభుత్వనికి ఎంత గౌరవం ఉంది అని తెలియజేసారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కుడుముల మహేష్, సెక్రటరీ కట్టాపోగు అజయ్ కుమార్, గ వర్కింగ్ ప్రెసిడెంట్ నెలటూరి దాసు తదితరులు పాల్గొన్నారు.



# కంపోస్ట్ యార్డులా మారుతున్న దుండిపాలెం డొంక రోడ్డు..!



మొదటి పేజీ తరువాయి

వర్షానికి నీరు నిల్వ ఉండి లార్వా ఉత్పత్తి పెరిగిపోయి దోమల సంఖ్య విస్తారంగా పెరిగిపోయింది. దీంతో సుల్తానాబాద్ ,ఆలపాటి నగర్, పినపాడు, సుందరయ్య నగర్, తదితర పరిసర ప్రాంత ప్రజలు దోమలతో నానా అవస్తలు పడుతున్నారు. పట్టణంలో జరిగే గృహ నిర్మాణాల సమయం వచ్చే టైల్స్ ముక్కలు, చెక్క ముక్కలు, రాళ్ల ముక్కలు, అట్ట ముక్కలు, ఇతర వ్యర్థాలను సైతం ఆ ప్రాంతంలో పోయడం వలన రైతులు సైతం నానా ఇబ్బందులు పడుతున్నారు. కాగితాలు, ప్లాస్టిక్ కవర్లు ,గాలికి పంట చేల పై పడుతున్నా యని, పంట పొలాల చుట్టూ అపరిశుభ్రంగా మారుతుందని రైతు వాపోతున్నారు. ముఖ్యంగా పినపాడు నుండి గ్యాస్ గోడౌన్ దాటిన తర్వాత రోడ్డు వెంబడి, సుల్తానాబాద్ నుండి సుందరయ్య నగర్ నుండి దుండుపాలెం కు వెళ్లే రత్న ఫార్చ్యూన్ కళ్యాణ మండపము దారిలో కూడా విస్తారంగా కొబ్బరి బోండాలు ఇంటి నిర్మాణ వ్యర్థాలు పోయడంతో స్థానిక గృహవాసులు దుర్వాసనతో నానా ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. ఈ ప్రాంతంలోనే కాకుండా గుంటూరు రహదారిలో కూడా కొబ్బరి బోండాలు అమ్మేవారు బోండాలను తెచ్చి పోయడం పరిపాటిగా మారింది. ఆయా వ్యక్తులు తెచ్చి ఈ ప్రాంతాలలో వ్యర్థాలు కొబ్బరి బోండాలు పోయడం మున్సిపల్ సిబ్బంది తరచూ శుభ్రం చేయించడం జరుగుతుంది. ఎంతో కాలం నుండి ఈ విధంగా వ్యర్థాలు తెచ్చిపోస్తున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. రాత్రి సమయాలలో గుట్టు చప్పుడు కాకుండా వ్యర్థాలను కొబ్బరి బోండాలను తెచ్చి పోసి వెళ్లిపోతున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా అపరిశుభ్రంగా మారిపోతుంది. అంతే కాకుండా పినపాడు చెరువుకు అతి సమీపంలో ఉన్న మున్సిపల్ స్థలం ముందు కూడా ట్రాక్టర్ల ద్వారా వ్యర్థాలను తీసుకొచ్చి కుప్పలుగా పోయడంతో ఆ ప్రాంతంలో ఇళ్ల స్థలాలు కలిగిన యజమానులు నెత్తి నోరు బాదుకుంటున్నారు. తమ స్థలాలకు విలువ లేకుండా పోతుందని, స్థలాల మొత్తం చెత్త మయం చేస్తున్నారని స్థల యజమానులు వాపోతున్నారు. ఇ%శీ%త జరుగుతున్న అటు పంచాయతీ అధికారులు కానీ, ఇటు మున్సిపల్ అధికారులు కానీ ఎవరు పట్టి%శీ%చు కోవడంలేదని స్థానిక స్థల యజమా నులు రైతులు ఆరోపిస్తున్నారు. కొబ్బరి బొండం వ్యర్థాలను తెచ్చిపోసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, తద్వారా ఆ ప్రాంతం అపరిశుభ్రంగా మారకుండా చూడాలని కోరుతున్నారు. అపరిశుభ్రత జరిగే ఈ ప్రాంతం కొంత మున్సిపల్ పరిధిలో, కొంత పంచాయతీ పరిధిలో ఉండడం వల్ల ఎవరూ పట్టించుకోవడంలేదనే విమర్శలు వినవస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ ప్రాంతంలో కొబ్బరి బొండాలు, వ్యర్థాలు పోసేవారిపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

# న్యాయం కోసమే ప్రజా సమస్యల పరిష్కార వేదిక



మొదటి పేజీ తరువాయి

పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, బాధితులకు పోలీసు శాఖ ఒక భరోసా నింపే సంస్థగా నిలవాలి అని ఎస్పీ సూచించారు. కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, ఆర్థిక వివాదాలు, ఇతర పలు వ్యక్తిగత మరియు సామాజిక సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను ఎస్పీ మరియు సంబంధిత పోలీసు అధికారులు స్వీకరించి, వాటిపై తగిన చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ(అడ్మిన్) రమణమూర్తి, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి, సీఐ బిలాలుద్దిన్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# వరదల్లో నష్టపోయిన కౌలు రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

**కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాశం రామారావు**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఇటీవల వరదల్లో పంట నష్టపోయిన కౌలు రైతులకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని, అన్నదాత సఖీభవ కౌలురైతులకు కూడా వర్తింప చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాశం రామారావు కోరారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడుతూ 75 శాతం భూమిని కౌలురైతులే సాగుచుస్తున్నారని, పంట నష్టపరిహారం కౌలురైతులకే ఇవ్వాలని కోరారు. యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులిచ్చి పంట ఋణాలు మంజూరు చేయాలని కోరారు. ఇటీవల సంభవించిన తుఫానుకు రైతులు సర్వస్వం కొల్పోయారని వరికి 20వేలు, మిర్చికి 30వేలు, ప్రత్తికి 25వేలు ఎకరాకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. గుంటూరు ఛానల్ పోడిగింపు భూసేకరణకు 120 కోట్లు ఒకేసారి కేటాయించి పనులు ప్రారంభించాలని, నల్లమడ ఆధునీకరణకు నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు బి.రామకృష్ణ, నాగమల్లేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం ఈమని అప్పారావు, నాయకులు డి.రమేష్, దుర్గారావు, నీలాంబరం తదితరులు పాల్గొన్నారు.

**లంకభూముల రైతులకు పట్టాలివ్వాలి....**

దుగ్గిరాల మండలం పెదకొండూరు లంకభూములు సాగుచేసుకునే రైతులకు వ్యక్తిగత పట్టాలు ఇవ్వాలని కోరుతూ కలెక్టర్‌కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగమల్లేశ్వరరావు, నాయకులు బుల్లయ్య, జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ టీచర్ గోపిపైన చర్యలకై కలెక్టర్ కు ఫిర్యాదు

మొదటి పేజీ తరువాయి

విజయతే విద్యార్థులకు ఎన్ సి సి, స్కౌట్స్, స్పోర్ట్స్ సర్టిఫికెట్లు వస్తాయని నమ్మబలికి తమ పిల్లల జీవితాలను నాశనం చేశారని విద్యార్థినుల తల్లిదండ్రులు ఆరోపించారు. అప్పట్లోనే గోపి మాస్టర్ పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో కర్లపాలెం నుండి వెనిగండ్ల హై స్కూలుకు బదిలీ చేయడం జరిగిందన్నారు. అక్కడ పనిచేసిన కాలంలో తన కూతురు జాస్మిన్ నుండి 65,400 /- మరి కొంతమంది విద్యార్థుల నుండి సుమారు రూ. 2,50,000 వరకు వసూల్ చేసి మోషించాడని ఆధారాలు సహా జిల్లా కలెక్టర్ కు, ఉమ్మడి జిల్లా విద్యాశాఖ అధికారిగా ఉన్న సివి రేణుకాకు వినతి పత్రం ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గోపి మాస్టారు ఎన్ సి సి, స్కౌట్స్, స్పోర్ట్స్ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వలన జాస్మిన్ కు ఐఐటీ సీటు కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. జాస్మిన్ లాంటి ఎంతో మంది వారి విలువైన విద్యార్థి జీవితాన్ని స్పోర్ట్స్ పేరుతో నాశనం చేసుకొని విద్యకు దూరమవ్వాల్సిన పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే గోపి మాస్టర్ పై విద్యాలయం నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు తమ పిల్లలకి రావాల్సిన స్పోర్ట్స్ సర్టిఫికెట్లన్నీ వెంటనే అందజేయాలని డీఈవో రేణుకాను కలిసి వేడుకున్నారు.

# వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

**తెనాలి, మేజర్ న్యూస్:** వివాహిత అదృశ్యమవడంపై కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణానికి చెందిన శ్యామలారెడ్డి భర్తతో విభేదాల కారణంగా కొంతకాలంగా పట్టణ గంగానమ్మపేటలోని తల్లి వద్ద ఉంటోంది. ఈ నెల 1వ తేదీన ఇంటి నుండి వెళ్లి తిరిగిరాలేదు. తల్లి అంజలి పోలీసులను ఆశ్రయించగా టూ టౌన్ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు.

# ర్యాగింగ్ భూతంలో ఇరుకోవద్దు
## డీఎస్పీ అరవింద్



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:** గుంటూరు మెడికల్ కాలేజీలో ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ముందురోజు, ర్యాగింగ్ మరియు దాని వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం ప్రిన్సిపల్ డా. ఎన్.వి. సుందరచారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని వైస్ ప్రిన్సిపల్ (అడ్మిన్) డా. శ్రీధర్ మరియు వైస్ ప్రిన్సిపల్ (అకాడెమిక్) డా. మాధవి నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వెస్ట్ జోన్ డి.ఎస్.పీ కె. అరవింద్ మాట్లాడుతూ... "ర్యాగింగ్ అనే భూతంలో ఇరుక్కొని జీవితాన్ని నాశనం చేసుకోవద్దు. ఎవరికైనా ర్యాగింగ్ జరిగితే వెంటనే ప్రిన్సిపల్ కి లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలి" అని సూచించారు. ర్యాగింగ్‌లో పాల్గొనేవారిపై చట్టపరమైన క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. "వైద్య విద్యార్థులు మంచి చదువులు నేర్చుకుని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని" ఆయన పిలుపునిచ్చారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న కరణం రాజా మాట్లాడుతూ, "ర్యాగింగ్ చేయడం ఒక దుష్ప్రర్య. వైద్య విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని, సమాజానికి సేవ చేయాలి" అని సూచించారు. ప్రిన్సిపల్ డా. ఎన్.వి. సుందరచారి మాట్లాడుతూ, "ర్యాగింగ్ అనేది ఒక అంగారిక చర్య. ఒక మనిషి ఇంకో మనిషిని బాధపెట్టడం జంతువుల లక్షణం. ఇలాంటి చర్యలు ఎవరూ చేయరాదు. ఎవరు ర్యాగింగ్ చేసినా తీవ్ర చర్యలు తీసుకుంటాం. కొన్నిసార్లు విద్యార్థులు మెడికల్ కాలేజీ నుండి బహిష్కరణకు గురవుతారు" అని తెలిపారు. ర్యాగింగ్ లేని గుంటూరు మెడికల్ కాలేజీని నిర్మించేందుకు అధ్యాపకులు, విద్యార్థులు కలిసి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు మరియు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ నెల 7 న జరిగే సభను జయప్రదం చేయండి



**తెనాలి, మేజర్ న్యూస్ :** సోవియట్ యూనియన్ విప్లవ వార్షికోత్సవం సందర్భంగా నవంబర్ 7న గుంటూరు లో పెట్టుబడిదారీ విధానం భవిష్యత్తుపై జరిగే సభలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా సిపిఎం తెనాలి రూరల్ కార్యదర్శి ములకా శివ సాంబిరెడ్డి తెలిపారు. సోమవారం కొల్లిపర మండలం గుడిబండి వారి పాలెం హౌసింగ్ కాలనీ లో కాలనీ మహిళలతో కలసి ఆయన కరపత్రం ఆవిష్కరించారు. నవంబర్ ఏడో తేదీ సాయంత్రం నాలుగు గంటలకు మార్కెట్ సెంటర్ వద్దనున్న శ్రీ వెంకటేశ్వర జ్ఞాన మందిరంలో సభ జరుగుతుందన్నారు. ఈ సభలో ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ పోలీస్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు, శాసనమండలి మాజీ సభ్యులు కెవిఎస్ లక్ష్మణరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వై నేతాజీ తదితరులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

# భారత మహిళ క్రికెట్ జట్టుకు
# కూటమి మహిళా నేతల అభినందనలు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** ఆదివారం నాడు నవి ముంబైలో జరిగిన క్రికెట్ మ్యాచ్ ఫైనల్లో దక్షిణాఫ్రికాపై 52 పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించి, కోట్లాది అభిమానుల కలలను నిజం చేస్తూ... భారత మహిళ జట్టు తొలిసారిగా ఐసీసీ మహిళల ప్రపంచకప్ టైటిల్ కైవసం చేసుకున్న సందర్భంగా.. గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాలతో పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం, జనసేన, బీజేపీ మహిళా నేతలు, కూటమి పార్టీల నాయకుల సమక్షంలో ఈ రోజు విజయోత్సవ వేడుకలలో కేక్ కట్ చేసి విజయవొత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ మహిళా నాయకులు చల్లగుండ్ల సీత, పాదర్తి రాజేశ్వరి, కొంక రాధా తాళ్ల నిర్మల, అరుంధతి పిడుగురాళ్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు పిల్లి చెన్నారావు, టీడీపీ రూరల్ అధ్యక్షులు గండికోట వెంకటేశ్వర్లు, టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు పాండురంగ శ్రీను, మండల తెలుగుదేశం, జనసేన,బీజేపీ పార్టీల మహిళల కార్య కార్యకర్తలు, నాయకులు, క్రీడాభిమానులందరు పాల్గొన్నారు.

# తెనాలిలో ఆధునిక వసతులతో ఈ కన్వెన్షన్ ప్రారంభం



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి బస్టాండ్ అవుట్ గేట్ ఎదురుగా ఈదర వెంకట పూర్ణ చంద్ నూతనంగా ఏర్పాటు చేసిన' ఈ' కన్వెన్షన్ ను రోటరీ డిస్ట్రిక్ 3150 ఫాస్ట్ గవర్నర్ అన్నే రత్న ప్రభాకర్ సోమవారం ప్రారంభించారు. రోటరీ క్లబ్ ఆంధ్ర ప్యారిస్ తెనాలి అధ్యక్షులు రావి కృష్ణ మోహన్ (చిన్ని), రోటరీ క్లబ్ తెనాలి వైకుంటపురం అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం అధ్యక్షులు కేశన శంకర్రావు పాల్గొన్నారు, అన్నే రత్న ప్రభాకర్ మాట్లాడుతూ ఈ కన్వెన్షన్ చాలా సౌకర్యవంతంగా ఫంక్షన్లు చేసుకునే వారికి ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. ఫంక్షన్ హాలు దిన దిన అభివృద్ధి చెంది పూర్ణ చంద్ కు మంచి జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఈదర వెంకట పూర్ణచంద్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రావి భగత్ దత్తు, సుంకర హరికృష్ణ, ముక్కామల మధుబాబు, కోగంటి రోహిత్, ఈదర శ్రీనివాసరావు, కన్నెగంటి మురళీకృష్ణ, కేసన కోటేశ్వరరావు, జొన్నదల మహేష్, ఈదర పూర్ణచంద్, రమ్య, భావన, గుత్తా వెంకటరత్నం, కుర్ర శ్రీహరి, ఫణి, రోటరీ క్లబ్ ఆంధ్ర ప్యారిస్ తెనాలి, రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం సభ్యులు, ఆత్మీయులు పాల్గొన్నారు.

## కొలకలూరు గ్రామానికి
# కార్యదర్శిని నియమించండి



**తెనాలి, మేజర్ న్యూస్ :** కొలకలూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి నియమించాలని కోరుతూ సిపిఎం తెనాలి రూరల్ కమిటీ సోమవారం తహసిల్దార్ కెవి గోపాలకృష్ణకు వినతి పత్రం అందజేశారు. కొలకలూరు లో వీధి కుక్కల బెడద నివారించాలని, దళిత వాడలో డ్రైనేజీ కాలువలు నిర్మించి మురుగు దోమలు దోమలు అంటు రోగాలు నివారించేందుకు చర్యలు తీసుకోవాలని రూరల్ కార్యదర్శి ములకా శివ సాంబిరెడ్డి, ముద్దన సాంబశివరావు, ఎం ఝాన్సీ లక్ష్మి అందజేశారు. తహశీల్దారు మాట్లాడుతూ తగు చర్యలు తీసుకుని సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.



# రేవేంద్రపాడు జడ్పీహెచ్ఎస్ లో స్కిల్ కాంపిటేషన్

**దుగ్గిరాల ,మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలోని రేవేంద్రపాడు జడ్పీహెచ్ఎస్ లో సమగ్ర శిక్ష సహకారంతో సోమవారం స్కిల్ కాంపిటీషన్ నిర్వహించారు. విద్యార్థులు తమ తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తూ ప్రాజెక్టు లను రూపొందించారు. ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్వేర్ అండ్ మేడ్ అప్ ఆటోమోటివ్ ట్రేడ్ విభాగాలకు చెందిన విద్యార్థులు. పాల్గొని తమ ప్రతిభ ను చూపించారు. గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ట్రైనేర్స్ ఝాన్సీ ,కళ్యాణి ,జనార్దన్ రావు, జి సి డి ఓ సుజాత తదితరులు పాల్గొన్నారు.



# రైతాంగాన్ని ఆదుకోవాలి గ్రీవెన్స్‌లో వినతి


**తెనాలి, మేజర్ న్యూస్ :** తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ రైతు సంఘం నాయకులు సబ్ కలెక్టర్ సంజనా సింహను కోరారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో సబ్ కలెక్టర్ ను కలిసి రైతుల సమస్యలను విన్నవించారు. తుఫాను కారణంగా రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ గ్రీవెన్స్ లో మొత్తం 19 పిర్యాదులు అందాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ సంజనా సింహ తెలిపారు.

# జిల్లాలోని యస్.సి. నిరుద్యోగ యువతకు అవగాహన సదస్సు


**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులముల సహకార ఆర్థిక సంస్థ లి., (యస్.సి. కార్పొరేషన్) వైస్ ఛైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు యస్.సి. నిరుద్యోగ యువతి యువకులకు ప్రతి నెల మొదటి, మూడవ బుధవారము వివిధ కేంద్ర ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాల గురించి బ్యాంకర్స్ వారి సమన్వయముతో గుంటూరు జిల్లాలోని యస్.సి. నిరుద్యోగ యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించి ఉన్నారని గుంటూరు జిల్లాయస్.సి. కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమము నకు బ్యాంకర్స్ సంబంధిత శాఖల అధికారులు కూడా హాజరవడం జరుగుతుందని వెల్లడించారు. గుంటూరు జిల్లాలోని యస్.సి. నిరుద్యోగ యువతి యువకులు జిల్లా రిజిస్ట్రార్ వారి కార్యాలయము ప్రక్కన ఉన్న రెవిన్యూ భవన్ రెండవ అంతస్తు, నగరంపాలెం గుంటూరు నందు ది.05-11-2025 న మ.2:30 గం.లకు అవగాహన కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

# కాకాని శివాలయంలో భక్తుల సందడి





**పెదకాకాని మేజర్ న్యూస్:** కార్తీకమాసము 2వ సోమవారము పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో వేకువజామున నుండే భక్తులు యజ్ఞాలబావి వద్ద కార్తీక పుణ్య స్నానములు ఆచరించి భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రాంగములో ప్రదక్షణలు చేసి కార్తీకమాస దీపారాధనలు చేసుకున్నారు. శ్రీ మల్లేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకములు జరిపించుకున్నారు. భక్తులకు ఏ విధమ్మైన అసౌకర్యములు కలుగకుండ ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. క్యూ ల్కైనులు ద్వారా భక్తులకు స్వామి వారి దర్శనము తర్వితగతిన అయ్యే విధముగా క్యూల్కైనులు నడిపారు. ఆలయ శానిటేషన్ విషయమ్కై ఎప్పటికప్పుడు ప్రత్యేక శర్ధ వహించారు. శ్రీ స్వామి వారి అన్నప్రసాదము భక్తులు స్వీకరించారు. క్యూల్కైనులలో భక్తులకు ఉచితముగా పాలు, మజ్జిగ, త్రాగునీరు దేవస్థానము వారు అందించినారు. సోమవారము వివిధ సేవా రుసుములు, అన్నదాన విరాళములు, ప్రసాద విక్రయము ద్వారా రూ.7,00,000/-లు ఆదాయము వచ్చినదని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ జాయింట్ ఐజి కోడాలి పుష్పలత శ్రీ స్వామి వారిని దర్శించుకున్నవారిలో ఉన్నారు. కార్తీక పౌర్ణమికి ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి భక్తుల రద్దీ దృష్ట్యా మధ్యాహ్నం వరకు ఆలయ ప్రాంగములో పరమశివునికి అత్యంత ప్రీతికరమ్కైన కార్తీక పౌర్ణమి పర్వదినము దృష్ట్యా భక్తుల సౌకర్యార్ధము ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. భక్తులకు శ్రీ స్వామి వారి దర్శనము తర్వితగతిన దర్శించుకొనుటకు ప్రత్యేక క్యూ ల్కైన్లు ఏర్పాట్లు మరియు క్యూ ల్కైన్లలో ఉన్న భక్తులకు త్రాగు నీరు, మజ్జిగ మరియు పాలు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకొనుచున్నామని, భక్తుల రద్దీ దృష్ట్యా శాంతి భద్రతలు నిమిత్తం పోలీసుశాఖ వారిని మరియు అగ్నిమాపకశాఖ, పంచాయితీశాఖ, ఆరోగ్యశాఖల సిబ్బంది సేవలు వినియోగించుకొనుట జరుగునని దేవస్థాన ఉపకమీషనరు తెలిపినారు. భక్తుల రద్దీని దృష్ట్యా బుధవారము కార్తీక పౌర్ణమి రోజున ఉదయం నుండి మధ్యాహ్నం గం.3.00 వరకు వాహన పూజలు నిలుపుదల చేయటమ్కైనదని కావున భక్తులు సదరు విషయము గ్రహించి దేవస్థాన సిబ్బందికి సహాకరించవలసినదిగా ఆలయ ఉపకమీషనరు తెలిపారు. బుధవారము సాయంత్రం పౌర్ణమి పర్వదినమున ఆలయ ప్రాంగణములో కోటి దీపోత్సవము, జ్వాలా తోరణము కార్యక్రమము నిర్వహించబడునని, కావున భక్తులందరూ కార్తీకమాస పర్వదినముల నందు పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి క్షేత్రమునకు విచ్చేసి శ్రీ స్వామి వారిని అత్యంత భక్తి శ్రద్ధలతో దర్శించుకొని శ్రీస్వామి వారికి అభిషేకములు జరిపించుకొనవలసినదిగా దేవస్థాన ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ భక్తులకు విజ్ఞప్తి చేసినారు.





## వైభవంగా బుగ్గ మల్లేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పూజలు

**మాచవరం, మేజర్ న్యూస్** మాచవరం మండలంలో కార్తీకమాస రెండవ సోమవారాన్ని పురస్కరించుకొని ఆయా శివాలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు మాచవరం మండలం మొర్జంపాడు సమీపంలోని భ్రమరాంబ సమేత బుగ్గ మల్లేశ్వర స్వామి దేవాలయంలో మహిళలు మరియు దంపతుల సమేతంగా స్వామివారి శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు అనంతరం ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి మహిళలు తమ భక్తిని చాటుకున్నారు ఆలయ ధర్మకర్తలు మండాది వంశీయులు ఆధ్వర్యంలో మరియు పలువురు దాతల సహాయంతో దేవస్థాన ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం భక్తులకు ఉచిత ప్రసాదాలు అందజేశారు అలాగే మండలంలోని మాచవరం చెన్న మల్లేశ్వర స్వామి దేవాలయంలో కొత్తపాలెం నీలకంఠేశ్వర స్వామి దేవాలయంలో వేమవరం శివాలయంలో కూడా కార్తీక సోమవార పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునే ఆయా దేవస్థాన పూజారులు శివలింగాలకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుచున్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో యువతకు ఉజ్వల భవిష్యత్తు





**నరసరావుపేట మేజర్ న్యూస్ :** రైతు సాధికార సంస్థ( ఆర్ వై ఎస్ ఎస్) ఆధ్వర్యంలో ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం (నేషనల్ మిషన్ నేచురల్ ఫార్మింగ్) కొత్త గా ఎంపికైన గ్రామాల్లోని పి ఐ సి ఆర్ పి లకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు జిల్లా నరసరావుపేట బృందావనంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జగ్గారావు హాజరయ్యారు ఈ సందర్భంగా పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు మాట్లాడుతూ కల్తీ లేని ఆహారంతోనే భావితరాలకు భవిష్యత్తు ఆరోగ్యకరమైన జీవితం ఏర్పడుతుందని, అందరూ బావుంచి ప్రకృతి వ్యవసాయాన్ని రైతుల్లోకి తీసుకు వెళ్లే విధంగా సిబ్బంది కృషి చేయాలని తెలిపారు ప్రకృతి వ్యవసాయంలో 9 సార్వత్రిక సూత్రాలు అవలంబించాలి పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె అమలకుమారి ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్నటువంటి ప్రధాన పంటలు వరి, మిరప, ప్రతి, ఉద్యానవన పంటలు సాగు చేస్తున్న సమయంలో ప్రధానంగా తొమ్మిది సార్వత్రిక సూత్రాలు విధానాలు పాటించి, సాగు చేస్తే రైతన్నలకు ఆరోగ్యకరమైన ఉత్పత్తులు, ఖర్చు తగ్గి ఆదాయాన్ని కూడా పొందవచ్చు అని తెలిపారు అదేవిధంగా ఏ గ్రేడ్ మోడల్ లో పంటలను సాగు చేస్తూ, 365 రోజులు భూమి పచ్చగా ఉండే విధంగా ప్రతి క్యాడర్ వారి సొంత పొలంతో పాటు ప్రక్కన ఉన్న రైతులను కూడా ప్రకృతి వ్యవసాయ విధానాల్లోకి మార్చే విధంగా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం ప్రేమ్ రాజ్, జిల్లా ఎన్ఎఫ్ఏలు సైదయ్య, సౌజన్య, నందకుమార్, మేరీ, అప్పలరాజు, మాస్టర్ ట్రైనర్స్ సిబ్బంది పాల్గొన్నారు.




## ఎస్ ఎస్ ఎన్ కళాశాలలో ఘనంగా యూనిటీ మార్చ్

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** స్థానిక ఎస్ . ఎస్ %a% ఎన్ కళాశాల లో కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు మరియు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం మార్గదర్శకత్వం మేరకు, సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి (జాతీయ ఐక్యతా దినోత్సవం) సందర్భంగా యూనిటీ మార్చ్ (ఏక్ భారత్, ఆత్మనిర్భర్ భారత్) కార్యక్రమం కళాశాలలో ఘనంగా నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం .ఎస్. సుధీర్ ఒక ప్రకటన లో తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్ .సుధీర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యతకు చేసిన కృషిని స్మరించుకుంటూ, యువత దేశ నిర్మాణంలో ఐక్యతా స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు. 'సర్దార్ పటేల్ కలలుగన్న ఐక్య భారత నిర్మాణం పట్ల యువతలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. పి. శ్రీనివాస సాయి మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధి లో యువత బాగస్వామ్యం కావాలని ఆకాక్షించారు. సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ యూనిటీ మార్చ్ లో విద్యార్థులు దేశ ఐక్యత, సామరస్యం, స్వయంపోషణ పట్ల నినాదాలు చేస్తూ కళాశాల ప్రాంగణం నుండి పట్టణంలోని ప్రధాన వీధుల వరకు ప్రదర్శనగా నడిచారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తలుగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు టి. వి.శంకర రెడ్డి , డా. ఏ సరళా దేవి, డా. ఆర్. వేణు మాధవ్ పి. శ్రీనివాసులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నూతనంగా హాట్ ఎన్ స్పైసి ఫుడ్ కోర్ట్ ప్రారంభం



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో సరికొత్త ఆలోచనతో అత్యంత క్వాలిటీ, క్వాంటిటీతో రుచికరమైన ముఖ్యంగా స్టూడెంట్స్ కు ఇష్టపడే ఆహార పదార్థాలు అందించేందుకు గుంటూరు బ్రాడీపేటలోని 6/14 నందు హాట్ ఎన్ స్పైసి ఫుడ్ కోర్ట్ ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు వెంకటేశ్వరరావు తెలియజేశారు. సోమవారం ఉదయం జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి టిడిపి నాయకులు కన్నా నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులు ఎక్కువగానే ఉండే బ్రాడీపేట లాంటి ప్రాంతంలో విద్యార్థులకు కావలసిన అన్ని రకాల ఫుడ్ ఐటమ్స్ కూడా అందుబాటులోకి తీసుకురావటం అభినదనీయం అన్నారు. హాట్ ఎన్ స్పైసి ఫుడ్ కోర్ట్ ప్రొప్రైటర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఫుడ్ కోర్ట్ నందు వీక్లీ, మంత్లీ, 15 రోజులకు, సంబంధించిన స్పెషల్ డిస్కౌంట్ కార్డులతో పాటు కాంబో ఆఫర్లు ప్రత్యేక ఆఫర్లతో వేజ్, అండ్ నాన్ వెజ్ అన్ని రకాల ఐటమ్స్ స్టార్టర్స్, బిర్యానీ, ఫ్రైడ్ రైస్, న్యూడిల్స్, సూప్స్, కూల్ డ్రింక్స్, కూడా అందుబాటు ధరలలో అత్యంత క్వాలిటీతో పరిశుభ్రమైన వాతావరణంలో ఇంటిని తరిపించే రుచికరమైన ఆహార పదార్థాలను అందించేందుకు సరికొత్త ఆలోచనతో విశాలవంతమైన ప్రాంగణంలో ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు నగర ప్రజలందరూ ఈ ప్రత్యేక డిస్కౌంట్, కాంబో ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమంలో బంధుమిత్రులు స్నేహితులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# భూ కబ్జాదారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి




**వినుకొండ మేజర్ న్యూస్:** కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా- మెమోరాండం- ప్రజాసంఘాలు వినుకొండ మండల రెవెన్యూ పరిధిలో చుక్కల మరియు ప్రభుత్వ భూములు ఆక్రమించి అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకొని, రెవిన్యూ రికార్డుల్లోకి ఎక్కించుకున్న భూ కబ్జాదారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈరోజు గ్రీవెన్స్ డే లో ప్రజాసంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్ గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వినుకొండ రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 63 /8-1 నుండి 63 /8-10 వరకు ఆర్ ఎస్ ఆర్ లో 17 ఎకరాల భూమి ప్రభుత్వ రికార్డుల ప్రకారం చుక్కల భూమిగా కెనాల్ గా ఉన్నది. మరియు సర్వే నంబర్ 50/5-బి1 నుండి బి 19 వరకు ఆర్ ఎస్ ఆర్ దాఖల 50 ఎకరాలు సబ్ డివిజన్ జరిగి పేదలకు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని మరియు సర్వే నంబర్ 309/4 లో రెండు ఎకరాల 30 సెంట్లు మొత్తం ఈ భూములు అన్నింటిని ప్రభుత్వ ఉద్యోగి అయినటువంటి హరిచంద్ర నాయక్ తదితరులు ఆక్రమించి అక్రమ రిజిస్ట్రేషన్లు వినుకొండ రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై రెవెన్యూ రికార్డుల్లో ఆన్లైన్లో తమ అనుచరుల పేర్లు ఎక్కించుకొని యదేచ్ఛగా అనుభవిస్తున్నాడని అంతేకాకుండా వినుకొండ నియోజకవర్గంలో నూజెండ్ల, దాట్ల వారి పాలెం, ఎంకుపాలెం తదితర ప్రాంతాల్లో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు భూకబ్జాదారుల చేతుల్లో ఉన్నాయని వీటన్నిటికీ స్థానిక రెవెన్యూ యంత్రాంగం అండదండలు ఎంతైనా ఉన్నాయని ప్రభుత్వం వెంటనే వీటన్నిటిపై తగు విచారణ జరిపి ఈ భూములన్నిటిని స్వాధీనం చేసుకొని భూమి లేని నిరుపేదలకి పంపిణీ చేయాలని కలెక్టర్ ని కోరడం జరిగింది. స్పందించిన కలెక్టర్ తగు విచారణ జరిపి త్వరితన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు రెడ్డి బోయిన ప్రసన్నకుమార్, పిడిఎం సీనియర్ నాయకులు వై వెంకటేశ్వరరావు ,నల్లపాటి రామారావు, జిల్లా అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి, కార్యదర్శి జి రామకృష్ణ, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు వి కోట నాయక్ తదితరులు పాల్గొన్నారు .

# ఈనెల 5 న స్కిల్ డెవలప్మెంట్ పై కార్పెంటర్లకు అవగాహన సదస్సు

## నగర కమిషనర్ వెల్లడి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 5న మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కార్పెంటర్ల(మెషిన్ పై చెక్క పని చేసేవారు)కి జీరో డిఫెక్ట్ జీరో ఎఫెక్ట్ (జెడ్)పై జిల్లా పరిశ్రమల కేంద్రంలో అవగాహన సదస్సు జరుగుతుందని, నగరంలోని కార్పెంటర్లు వర్క్ షాప్ కి హాజరవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గత నెల 28 నిర్వహించాల్సిన వర్క్ షాప్ తుఫాన్ వలన వాయిదా వేయడం జరిగిందని, సదరు వర్క్ షాప్ ఈ నెల 5వ తేదీన జరుగుతుందన్నారు. వర్క్ షాప్ లో జీరో డిఫెక్ట్ జీరో ఎఫెక్ట్ (జెడ్) సర్టిఫికేషన్ పథకం, ఎంఎస్ఎంఈలకు లభించే ప్రయోజనాలు, జెడ్ రిజిస్ట్రేషన్, సర్టిఫికేషన్ కు దశల వారీ మార్గదర్శకాలు, వ్యాపార వృద్ధి, ప్రపంచ గుర్తింపు అంశాలపై స్కిల్ ఎక్స్ ప్రెస్ ఆధ్వర్యంలో ఆయా రంగాల నిపుణులు అవగాహన కల్గిస్తారని పేర్కొన్నారు. కనుక నగరంలోని కార్పెంటర్లు అవగాహన సదస్సుకు హాజరై జీరో డిఫెక్ట్ జీరో ఎఫెక్ట్ (జెడ్) గూర్చి తెలుసుకొని తమ నైపుణ్యాలను అభివృద్ధి పరుచుకోవాలని కోరారు.

# రేషను బియ్యంపై ఉమ్మడి తనిఖీలు, కేసులు

## రేషను పాపు - 0781132 డీలరు పై 6(ఏ) కేసు

## జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** రేషన్ బియ్యంపై వివిధ శాఖల సమన్వయంతో ఉమ్మడి తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ తెలిపారు. పౌరసరఫరాల శాఖ క్షేత్రస్థాయి సిబ్బంది, ఇతర అనుబంధ శాఖలతో నిరంతరము సమన్వయం చేసుకుంటూ ఉమ్మడి తనిఖీలు జరపడమే కాకుండా ఎటువంటి ప్రలోభాలకు తావివ్వకుండా రేషన్ బియ్యం అక్షమ రవాణా చేస్తున్నవారిపై 6 (ఏ) కేసులు, క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుందన్నారు. నవంబర్ నెలలో రేషను షాపు లలో జరిపిన ఆకస్మిక తనిఖీలలో భాగంగా సోమవారం గుంటూరు నగరంలో రేషను పావు - 0781132 లో సరుకుల వ్యత్యాసము గమనించి సదరు డీలరు పై 6(ఏ) కేసు నమోదు చేశామన్నారు. 2024 జనవరి నుండి రేషన్ బియ్యాన్ని కార్డుదారుల నుండి కొనుగోలుచేసి ఆక్రమ రవాణా చేస్తున్న 63 రేషన్ షాపుల మీద కూడా 6 (ఏ) కేసులు,14 క్రిమినల్ కేసులను బుక్ చేసి వారిపై చర్యలకు సిఫారసు చేసామన్నారు. అక్రమంగా రవాణా జరుగుతున్న 10,089 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని 169 (6ఏ), 151 క్రిమినల్ కేసులు నమోదు చేశామన్నారు. అక్రమంగా రవాణా జరుగుతున్న 11 రైసు మిల్స్ పై (6ఏ) కేసులు, 9 క్రిమినల్ కేసులు నమోదు చేసి 3,401 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని వివరణ ఇచ్చారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాని అరికట్టాలని అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ రాత్రి సమయంలో కూడా ఎక్కడెక్కడ రేషన్ బియ్యం తరలింపుకు ఆస్కారం ఉందో తెలుసుకుని పూర్తి నిఘా పెట్టడం జరుగుతుందన్నారు. సమాచారం అందిన వెంటనే, క్షేత్రస్థాయిలో పౌరసరఫరాల శాఖకు చెందిన ఉప తహసీల్దార్లు అక్కడికి చేరుకొని అక్రమ రవాణాను అడ్డుకుని ఆ బియ్యం ప్రజా పంపిణీ వ్యవస్థ (పి.డి.ఎస్)కు చెందినవా, కావా అని నిర్ధారణ చేసుకుని 6 (ఏ) కేసులు, క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు.

### బలవర్ధక బియ్యంతో ఆరోగ్యం మెరుగు

రేషన్ బియ్యము లో ఐరన్, ఫోలిక్ యాసిడ్ వంటి పోషకాలతో కూడిన బలవర్ధక బియ్యం అని దానిని వినియోగించుకోవడం ద్వారా పోషకాహారం లభిస్తుందని డి.ఎస్.ఓ అన్నారు. కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఒక కేజీ బియ్యానికి 40 రూపాయలు వెచ్చించి కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తుందని, ఏ ఒక్కరూ తాము తీసుకొన్న బియ్యాన్ని ఇతరులకు అమ్ముట చట్ట రీత్యా నేరమని స్పష్టం చేశారు.

# గుంటూరులో ఘనంగా ప్రారంభమైన సన బుర్కా అండ్ బ్యాంగిల్స్ హౌస్

**గుంటూరు, విద్యా మేజర్ న్యూస్:** గుంటూరు లాలాపేట క్లాత్ బజార్ చీరల వారి వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన సన బుర్కా అండ్ బ్యాంగిల్స్ హౌస్ ను సోమవారం తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్,నగర డిప్యూటీ మేయర్ షేక్ సజీల లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా షాపు నిర్వాహకులు ఫిరోజ్ ఖాన్ కు శుభాకాంక్షలు తెలిపారు.సన బుర్కా అండ్ బ్యాంగిల్స్ హౌస్ ప్రారంభోత్సవ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు ప్రకటించడం జరిగిందన్నారు.ఈ అవకాశాన్ని గుంటూరు నగర వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కస్టమర్స్ ఆదరాభిమానాలతో షాప్ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.



# ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు నగరపాలక సంస్థ ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్ కు ప్రజలు అందించే ఫిర్యాదులు, అర్జీల పరిష్కారానికి విభాగాధిపతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు విభాగాధిపతులకు స్పష్టం చేశారు. సోమవారం క్యాంప్ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 25 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. డయల్ యువర్ కమిషనర్ కి అందిన ఆర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొని కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలన్నారు. సోమవారం జరిగే కార్యక్రమానికి క్షేత్ర స్థాయి అధికారులు కూడా హాజరైతే సమస్యల పరిష్కారం తేలికవుతుందని పేర్కొన్నారు. అర్జీలు బియండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లడానికి వీలులేదన్నారు. ప్రతి విభాగంలో పిజిఆర్ఎస్, గ్రీవెన్స్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై పిఎంయు బృందం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు అర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం లేదా ఎండార్స్మెంట్ ఇవ్వాలని తెలియచేయాలన్నారు.
పిజిఆర్ఎస్ ద్వారా 39 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 9, ఇంజినీరింగ్ విభాగం 15, రెవెన్యూ విభాగం 6, ప్రజారోగ్య విభాగం 2, ఉపా సెల్ విభాగం 6 , అకౌంట్స్ విభాగానికి సంబంధించి 1 ఫిర్యాదు అందాయన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

# డిప్యూటీ ఎంపీడీవోగా విధుల్లో చేరిన మణిరాజు



**సత్తెనపల్లి , మేజర్ న్యూస్ :** ముప్పాళ్ళ మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో గా టి మణిరాజు విధుల్లో చేరారు. ఆయన చుండూరు మండలం మోదుకూరు గ్రామములో గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పదోన్నతి పై ముప్పాళ్ళ మండలం డిప్యూటీ ఎంపీడీవో గా చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పంచాయతీలలో అభివృద్ధి పనుల వేగవంతం, పన్నుల వసూళ్లు, ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేసినందుకు కృషి చేస్తానని టీ మణిరాజు తెలిపారు .

# యంగ్ స్టార్స్ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్‌కు సేవ రత్న పురస్కారం



**వినుకొండ మేజర్ న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నాంపల్లి, హైదరాబాద్ విశ్వజనని ఫౌండేషన్ వారు వివిధ సేవ కార్యక్రమాలతో సమాజ సేవలో నిమగ్నులై వున్నవారికి ప్రతిభ పురస్కారాలు అందచేయటం జరిగినది. ఈ కార్యక్రమం లో వినుకొండ కు చెందిన యంగ్ స్టార్స్ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ వారు వివిధ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గాను విశ్వజనని ఫౌండేషన్ వారు గుర్తించి విశ్వజనని సేవ రత్న పురస్కారం ఫౌండేషన్ చైర్మన్ బొగ్గవరపు బ్రహ్మానందం, నటులు 30 ఇయర్స్ ఇండస్ట్రీస్ పృధ్వి, గౌతమ్ రాజు, శ్రీనివాసులు,తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,తెలంగాణ ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి కనుమూరి రాజ్యలక్ష్మి ప్రముఖుల చేతుల మీదుగా ఈ అవార్డు ని ఫౌండేషన్ వ్యవస్థాపకులు పమిడిపల్లి అనిల్ రాజ్ మరియు ఉపాధ్యక్షులు గుమ్మడి మనోహర్ బాబు కి అందచేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు అనిల్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరంలుగా నిస్వార్ధంగా మేము చేస్తున్న సేవలను గుర్తించి విశ్వజనని ఫౌండేషన్ వారు అవార్డు తో పాటు ఘనంగా సత్కారం, సన్మానం ప్రముఖుల చేతుల మీదుగా తీసుకోవటం హర్షం వ్యక్తం చేస్తూ, మా పై మరింత బాధ్యత పెరిగిందని భవిష్యత్ లో ఇలాంటి సేవ కార్యక్రమాలను కొనసాగిస్తానని అయన తెలియచేసారు. అవార్డు అందుకున్న వారిని వినుకొండ లోని ప్రముఖులు, సేవ తత్పరులు అభినందించారు.

# పి.జి.ఆర్.ఎస్ కు 409 వినతులు - వినతులతో బారులు తీరిన ప్రజలు

## సావధానంగా అన్నిటికీ పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమానికి 409 వినతులు అందాయి. పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో గల ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సోమవారం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి తదితరులతో కలసి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల సంతృప్తి మేరకు ఆర్జీల పరిష్కారం కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ ఆర్జీని పక్కాగా విని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. **పి.జి.ఆర్.ఎస్ లో అందిన కొన్ని ఆర్జీల వివరాలు**

గుంటూరు నగరంలో ఉన్న రత్నాపూర్ కాలనీకి కనీస మౌలిక వసతులు కల్పించాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు. చిన్నపాటి వర్షం కురిసినా నివసించే పరిస్థితి లేదని చెప్పారు. తెనాలి మండలం కొలకలూరు గ్రామంలో సర్వే నెం. 608లో ప్రభుత్వ భూమిలో మేజరు చెరువు ఉందని, ఈ చెరువుకు ప్రతి సంవత్సరం బహిరంగ వేలం పాట నిర్వహించాలని, పంచాయతీ ఆదాయం పెంచడమే కాకుండా ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన గంపల నాగరాజు ఆర్జీని సమర్పించారు. పెదనందిపాడు మండలం గౌరిజవోలుగుంట పాలెం గ్రామంలో 428/ఏ సర్వే నంబరులో 0.68 సెంట్ల భూమిని సర్వే చేసి అడంగల్ లో నమోదు చేయాలని, దీర్ఘకాలంగా అర్జీలు సమర్పిస్తున్నా పరిష్కారం చేయడం లేదని పత్తిపాడు గ్రామానికి చెందిన షేక్ ముక్తు సాహెబ్ కోరారు. రెవెన్యూ రికార్డు 1బి ఆడంగల్ లో అదే సర్వే నెంబర్ లో వేరే వారి పేరు ఉందని, సర్వే చేయడం కుదరదని తహసిల్దార్ కార్యాలయం అధికారులు తెలియజేసి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. దస్తావేజులు, పాసు పుస్తకములు నా పేరు మీద ఉన్నాయని న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ అందించారు. నాకు షుగర్ వ్యాధి వల్ల 2023 సంవత్సరంలో ఒక కాలు తొలగించారని, సదరం సర్టిఫికెట్ తీసుకొని దివ్యాంగుల పెన్షన్ కోసం 2024లో వార్డు సచివాలయంలో దరఖాస్తు చేసి ఉన్నానని, ఇప్పటి వరకు నాకు పెన్షన్ మంజూరు కాలేదని గుంటూరు ఆదర్శనగర్ కు చెందిన సానికొమ్ము కొండారెడ్డి కోరారు. జీవనోపాధికి తీవ్ర ఇబ్బందిగా ఉందని, పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. నాకు 75 సంవత్సరాలు, బ్రహ్మానందపురంలో ఉన్న రెండు సెంట్లు స్థలంలో కొంత భాగంలో ఇల్లు నిర్మించుకొని కొడుకుతో కలిసి ఉంటున్నానని, అయితే కొడుకు కోడలు నన్ను సరిగా పట్టించుకోవడంతో కుమార్తె వద్ద ఉంటున్నానని మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి బ్రహ్మానందపురంలో నివసిస్తున్న సిరిపల్లె అంకమ్మ తెలిపారు. నా కుమారుడు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. **తుఫాన్ బాధ్యత రైతులను ఆదుకోవాలి...**

ఇటీవల సంభవించిన తుఫాను, వరదల కారణంగా జిల్లా వ్యాపితంగా వేలాది ఎకరాలలో వరి, ప్రత్తి, మిర్చి, ఇతర ఉద్యాన పంటలు దెబ్బ తిన్నాయని, రైతాంగం దిక్కుతోచని స్థితిలో వున్నారని, దీనికి తోడు నల్లమడ డ్రైన్ పొంగి, కట్టతెగి పెదనందిపాడు, ప్రత్తిపాడు, కాకుమాను మండలాలలో వేలాది ఎకరాల పంటలు దెబ్బతిన్నాయని రైతు, కౌలు రైతుల సంఘం ఆర్జీని సమర్పించింది. గతంలో వరి రెండు సార్లు ఎదపెట్టారు. ఇప్పటికే కౌలుకాక వరికి 25వేలు, ప్రత్తికి 30వేలు, మిర్చికి షుమారు 40వేలు ఖర్చు చేశారు. ఈ స్థితిలో నష్టపోయిన రైతులు, కౌలు రైతులు, నష్టపరిహారం, అన్నదాత సుఖీభవ కౌలురైతులకు వర్తింప చేయాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ లు విజయ లక్ష్మి, గంగరాజు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అయితా నాగేశ్వర రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జి.శ్రీనివాస్, జిల్లా విద్యా శాఖ అధికారి సి.వి. రేణుక, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి కె.మయూరి, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి పి.మురళీధర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి జె.పద్మ, ప్రాంతీయ పర్యవేక్షక అధికారి జి.సునీత తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల అర్జీలను తక్షణమే పరిష్కారం చేయాలి

## జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** సోమవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద గ్రీవెన్స్ సెల్ లో సిపిఐ ఆధ్వర్యంలో వివిధ ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని పెండింగ్లో ఉన్నటువంటి అర్జీలను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ కి మెమొరంను సమర్పించడం జరిగింది రొంపిచర్ల మండలం మాచవరం ఓగేరు ఆగు మీద హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని ఎస్టిమేషన్ 55 లక్షలు గా వేసినప్పటికీ పనులను మొదలు పెట్టాలని ఆయన అధికారులను కోరారు అదేవిధంగా లలిత నగర్ లో అనేక సంవత్సరాలుగా సైడ్ కాలలు మౌలిక వసతులు లేక ప్రజల నానా ఇబ్బందులు పడుతున్నారని మోతా తుఫాను వల్ల పట్నంలో వివిధ రోడ్లు మొత్తం డ్యామేజ్ అయినయిని అధికారులు వెంటనే సర్వ తీసుకుని పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మహంకాళి సుబ్బారావు సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య సిపిఐ మండల కార్యదర్శి రోడ్డ అంజిరెడ్డి సిపి ఐ నాయకులు కోయి శీను చిట్యాల శ్రీనివాసరెడ్డి ఆదంబి బాలకృష్ణ అన్నమయ్య మహమ్మద్ ఆదంబి తదితరులు పాల్గొన్నారు.

# “హై ప్రెజర్ క్లీనింగ్ మిషన్”

## 75త్యాళ్ళూరు హైస్కూల్ కు బహూకరణ




**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పెదకూరపాడు మండల పరిధిలోని 75 త్యాళ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సోమవారం దాత గుత్తికొండ గురవాసరెడ్డి పాఠశాల పరిసరాల పరిశుభ్రతకు ఉపయోగపడే “హై ప్రెజర్ క్లీనింగ్ మిషన్” ను బహూకరించారు. “స్వచ్ఛ ఆంధ్ర” అవార్డుకు పాఠశాలల విభాగంలో జిల్లా స్థాయిలో ఎంపికై, అవార్డును అందుకున్న సందర్భంను పుర స్కరించుకుని, భవిష్యత్తులో పాఠశాలను ఇంకా పరిశుభ్రంగా ఉంచడానికి ఉప యోగపడే ఈ క్లీనర్ ను పాఠశాలకు బహుకరించారు.ఈ కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయులు ఎ.శ్రీనివాస రెడ్డి,ఎస్ఎంసి చైర్మన్ జీవి.హనుమంత రావు, మాజీ చైర్మన్ జి.శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం దాతకు ధన్యవాదాలు తెలియజేసారు.

# క్రికెట్ వరల్డ్ కప్ విజయంతో సంబరాలు




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** క్రికెట్ ఉమెన్స్ వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్లో భారతదేశం గెలుపొందిన సందర్భంగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద శనివారం రాత్రి సంబరాలు చేశారు. తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో థియేటర్ డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు చేసి వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ని వీక్షించే విధంగా ఏర్పాట్లు చేశారు. మహిళల తో పాటు తాను కూర్చుని మ్యాచ్ ని వీక్షించారు. సౌత్ ఆఫ్రికా పై భారత్ మహిళా టీం విజయం సాధించిన సందర్భంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి ఏం పేరు భువనేశ్వరి కి అంకితం అని అన్నారు. రాష్ట్రంలో ఉన్న మహిళలందరికీ అంకితం అని అన్నారు.

# ఐడిపిఎస్ విద్యార్థులకు రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో అర్హత




**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేటలోని ఎస్ఎస్ఎన్ కాలేజీలో ఈ నెల 1వ తేదీన నిర్వహించిన 10వ మరియు 1వ సబ్ జూనియర్, జూనియర్ వింటర్ ఇంటర్ డిస్ట్రిక్ బాలబాలికల స్విమ్మింగ్ పోటీలలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, పల్నాడు జిల్లా జట్టులో స్థానం సాధించిన వారు డి. అక్బర్ ఆలీ, పి. హన్విత, షణ్ముఖి ఈ నెల 22, 23 తేదీలలో విశాఖపట్నంలో జరగనున్న రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలలో డి. అక్బర్ ఆలీ పాల్గొనడానికి అర్హత సాధించాడు. అలాగే, ఈ నెల 16న విజయవాడలోని గాంధీనగర్ మున్సిపల్ స్టేడియంలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు పి. హన్విత మరియు షణ్ముఖి అర్హత సాధించారు ఈ సందర్భంగా సోమవారం ఐ.డి.పి.ఎస్ క్యాంపస్లో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో, చైర్మన్ డాక్టర్ నాగోతు ప్రకాష్ రావు డైరెక్టర్ సబిత ప్రిన్సిపల్ రేఖ పులేకర్ విద్యార్థులను సత్కరించి అభినందించారు ఈ సందర్భంగా డాక్టర్ నాగోతు ప్రకాష్ రావు మాట్లాడుతూ స్విమ్మింగ్ చేయడం వలన శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండవచ్చు. క్రీడలకు, విద్యతో పాటు శారీరక దృఢత్వానికి మా ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో స్విమ్మింగ్ కోచ్ షేక్ షరీఫ్ స్కూల్ కోచ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# “మొంథా” సేవలకు పురస్కారం




**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాములలో చేసిన సమర్థవంతమైన విధి నిర్వహణకు గాను మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి.బోసు బాబు ఉత్తమ సేవ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల , జేసిఎస్పీల సమక్షంలో బోస్ బాబు పురస్కారాన్ని, ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు తహసిల్దార్ చక్రవర్తి, విఆర్వోలు, రెవిన్యూ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# నేడు గుంటూరుకు పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ రాక

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర శాసనసభా పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ ఈ నెల నాలుగవ తేదీన గుంటూరు జిల్లాలో పర్యటించనుందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఆదేశించారు. నాలుగవ తేదీ ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కమిటీ చేరుకుంటుందని చెప్పారు. 11 గంటల నుండి ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్, రాష్ట్ర వైద్య సేవలు మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ కార్యకలాపాలను సమీక్షిస్తుంద న్నారు. మధ్యాహ్నం 2.30 గంటల నుండి ఏపీ ఏవియేషన్ కార్పొరేషన్, ఏపీ ఎయిర్పోర్ట్స్ అభివృద్ధి కార్పొరేషన్ కార్యకలాపాలను సమీక్షిస్తుందని తెలిపారు. అనంతరం బయలుదేరి రాష్ట్ర సచివాలయానికి చేరుకుంటారని చెప్పారు.

# నకరికల్లు డిప్యూటీ ఎంపీడీవో గా జె.యమున



**నకరికల్లు మేజర్ న్యూస్ :** నకరికల్లు మండల డిప్యూటీ ఎంపీడీవో గా బాధ్యతలు మండల పరిషత్ కార్యాలయం నందు విధుల్లో చేరి జాయినింగ్ రిపోర్టును ఎంపీడీవో కాశయ్య కి అందజేశారు. అదేవిధంగా నర్సింగపాడు అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు స్వామి వారి చిత్రపటాన్ని డిప్యూటీ ఎంపీడీవో యమునా కి అందజేశారు.

# శ్రీ అమరలింగేశ్వర స్వామి బిలం లో భక్తుల సందడి



**గురజాల మేజర్ న్యూస్ :** గురజాల మండలంలోని శ్రీ దైద అమరలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసం సందర్భముగా సోమవారం శ్రీ దైద అమలింగేశ్వర స్వామి బిలంలో వాతావరణాన్ని సంచరించుకున్నది. తెల్లవారుజామునుండే భక్తులు ఆలయానికి చేరుకొని స్థానాలు చేసి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులు క్యూ లైన్ లో స్వామివారిని దర్శించుకున్నారు. తాగునీరు పార్కింగ్ వంటి సదుపాయాలు సక్రమంగా దేవాలయ సిబ్బంది భక్తులకు అందించారు. అయ్యప్ప స్వాములు శివ స్వాములు వేలాదిమందిగా పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఘనంగా ఆంజనేయస్వామి దేవాలయ భూమి పూజ



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** వెల్దుర్తి మండలం, పట్లవీడు పంచాయతీ పరిధిలోని యర్రబాలెం గ్రామంలో నూతనంగా నిర్మించబోయే శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ భూమి పూజా కార్యక్రమం సోమవారం గ్రామంలో ఘనంగా జరిగింది. గ్రామంలోని శ్రీరాములవారి గుడి ఎదురుగా దేవాలయ నిర్మాణం జరగనుంది. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ ప్రాంగణంలో పురోహితులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో భూమాతకు పూజలు సమర్పించారు. ఈ దేవాలయం నిర్మాణం గ్రామ ఆధ్యాత్మిక అభివృద్ధికి దోహదం చేస్తుందని, గ్రామానికి మరో భక్తి కేంద్రంగా నిలుస్తుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# రాష్ట్రస్థాయి ఫ్లోర్ బాల్ పోటీలలో ఐడీపీఎస్ విద్యార్థుల ఘన విజయం



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేటలోని ఎస్.ఎస్.ఎన్ కాలేజీ లో ఈ నెల 1, 2 తేదీలలో జరిగిన 19వ రాష్ట్రస్థాయి ఫ్లోర్ బాల్ అండర్-12, అండర్-14 బాలబాలికల పోటీలలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నరసరావుపేట విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చారు ఈ పోటీల్లో రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన 14 జిల్లాల జట్లు పాల్గొన్నాయి. ఈ క్రమంలో ఐడీపీఎస్ విద్యార్థులు అండర్-12 విభాగంలో మొదటి స్థానం, అండర్-17 విభాగంలో రెండవ స్థానం సాధించి విశేష కీర్తి తెచ్చుకున్నారు ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో చైర్మన్ డా.నాగోతు ప్రకాష్ రావు డైరెక్టర్ సబిత ప్రిన్సిపల్ రేఖ పులేకర్ విజేతలను సన్మానించి అభినందించారు ఈ సందర్భంలో చైర్మన్ డా. ప్రకాష్ రావు మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల శారీరక మానసిక వికాసానికి ఎంతో ముఖ్యమైనవి. క్రీడల అభివృద్ధికి ఐడీపీఎస్ ఎప్పుడూ ముందుంటుంది అని పేర్కొన్నారు పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులు అండర్ 12 విభాగం షేక్ రిహాన్, బి. లోకనంద సాయి, టి.ఎన్. నంద సాయి, జి. జై సాయి చరణ్, డి. జై దేవ్, జి. ఖిరామ్ రెడ్డి, ఎన్. వెంకట సాయి అఖిలేష్, జి. సాత్విక్ చైతన్య, జె. హర్షిత్ నాథ్ రెడ్డి, కే. అక్షయ నంద, ఐ. సాయి నిఖిలేష్, టి. జగదీశ్వర్ రెడ్డి అండర్ 17 విభాగం కె. హర్షిత్, బి. చేతన్, ఆర్. జ్ఞానేశ్వర్, వీ.టి. మణికంఠ, బి. తులసి మణిదీప్, టి. జగదీష్, ఎన్. నిఖిల్, జి. లతికేష్, జి. కార్తికేయ, జె. జగన్, సి.హెచ్. తరుణ్ కోటిరెడ్డి, వై. కౌశిక్, యు. హేమచంద్ర, జె. జిష్ణు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫ్లోర్ బాల్ కోచ్ పి. సురేంద్ర, పాఠశాల క్రీడా బోధకులు, ఉపాధ్యాయ బృందం పాల్గొని విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## సవరణలపై అభ్యంతరాలు ఉంటే ఏడు రోజుల్లోగా తెలపండి

**తెనాలి, మేజర్ న్యూస్ :** బిల్డింగ్ రూల్స్ సవరణలపై అభ్యంతరాలు ఉంటే ఏడు రోజుల్లోగా తెలియచేయాలని అసిస్టెంట్ సిటీ ప్లానర్ వాణి తెలిపారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ డెవలప్మెంట్ శాఖ ద్వారా బిల్డింగ్ రూల్స్ 2017 కు కొన్ని సవరణలు చేసినట్లు తెలిపారు. ముసాయిదా సవరణ నోటీసు అన్ని ప్రభుత్వ కార్యాలయాల నోటీసు బోర్డులలో ఉంచుతామని చెప్పారు. ప్రతిపాదిత సవరణలపై అభ్యంతరాలు ఉన్నట్లయితే వ్రాతపూర్వకంగా ఏడు రోజుల్లోగా తెలియచేయాలని ఆమె సోమవారం ఓ ప్రకటనలో కోరారు.

## మున్సిపల్ కార్యాలయ గ్రీవెన్స్ కు రెండు అర్జీలు



**తెనాలి, మేజర్ న్యూస్ :** మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల ఫిర్యాదుల వేదికకు రెండు అర్జీలు వచ్చినట్లు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు తెలిపారు. మున్సిపల్ కార్యాలయం లో వివిధ సెక్షన్ల అధికారులు అధికారులు పాల్గొన్న ఈ గ్రీవెన్స్ లో ఇంజనీరింగ్ విభాగాన్ని సంబంధించి 32 వ వార్డులో మురుగు కాలువల నిర్మాణం, 28వ వార్డులో కొత్త రోడ్డు నిర్మాణం వంటి రెండు అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రజల వద్ద నుండి వచ్చిన ఫిర్యాదుల పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. మున్సిపల్ మేనేజర్ విల్సన్ జయకర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వి వాణి, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సి.యం యాప్ లో నమోదు కావాలి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రైతులు సి.యం యాప్ లో నమోదు కావాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా కోరారు. ఈ మేరకు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రూపొందించిన పోస్టర్ ను సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ద్వారా క్వింటాలుకు రూ.8110/- మద్దతు ధర ఉందన్నారు. ప్రత్తి కొనుగోలు కు నోటిఫైడ్ చేసిన జిన్నింగ్ మిల్లులలో రైతులు విక్రయించవచ్చన్నారు. ఇందు కు రైతులు రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సహాయకులను సంప్రదించి సి.యం యాప్ లో (సీఎం యాప్) నమోదు చేసుకుని, కపాస్ కిసాన్ యాప్ లో జిన్నింగ్ మిల్లు, విక్రయ తేదీ ఎంపిక చేసుకుని స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. మద్దతు ధర పొందవలసిన రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి తేమ శాతం 8 నుండి 12% ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రతీ గ్రామం స్వచ్ఛతకు నిలయం కావాలి

### వ్యక్తిగత, సామూహిక మరుగుదొడ్లు అవసరమైతే మంజూరు చెస్తాం – జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రతి గ్రామం స్వచ్ఛతకు నిలయం కావాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. జిల్లా నీరు, పారిశుధ్య కమిటీ సమావేశం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణకు పెద్ద పీట వేయాలని, ఎక్కడా బహిరంగ మల విసర్జన లేకుండా చూడాలని అన్నారు. బహిరంగ మల విసర్జన రహిత (ఓ.డి.ఎఫ్) గ్రామాలుగా గతంలో ప్రకటించిన గ్రామాల్లో తనిఖీలు నిర్వహించి పరిస్థితులను గమనించాలన్నారు. ఎక్కడైనా వ్యక్తిగత, సామూహిక మరుగుదొడ్లు అవసరం అనుకుంటే మంజూరుకు ప్రతిపాదనలు మర్పించాలని ఆదేశించారు. తాగునీరు సరఫరాలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ కొత్తగా వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరుకు ప్రతిపాదనలు రావాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు 115 అందాయని చెప్పారు. గ్రామ సచివాలయాల పరిధిలో 109 సామూహిక మరుగుదొడ్లు మంజూరు చేయగా, 101 పూర్తి చేయడం జరిగిందని వివరించారు. అంగన్వాడీల వద్ద 22 మంజూరు చేయడం జరిగిందని, వసతి గృహాలు తదితర ఇతర ప్రదేశాల్లో 17 మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. గ్రామ స్థాయిలో 171 నీరు, పారిశుధ్య కమిటీలు ఏర్పాటు చేశామని తెలిపారు. 171 గ్రామాలను ఓ.డి.ఎఫ్ గ్రామాలుగా గతంలో ప్రకటించడం జరిగిందన్నారు. జిల్లాలో 121 ఆవాసాల్లో 251 స్లో సాండ్ ఫిల్టర్లు ఉన్నాయని, అందులో 38 అవాసాల్లో గల 78 ఫిల్టర్లు పనిచేస్తున్నాయని, వాటి మరమ్మతులకు రూ.2.32 కోట్లు అవసరమని అంచనా వేశామన్నారు. 23 ఆవాసాల్లో 48 పాక్షిక ఫిల్టర్లలో 24 పని చేయడం లేదని వాటి మరమ్మతులకు రూ.1.59 కోట్లు అవసరమని, 60 అవాసాల్లో 125 ఫిల్టర్లు ఉన్నాయని, అవి పని చేయడం లేదని అందుకు రూ.8.85 కోట్లు అవసరమని అంచనా వేశామన్నారు. ప్రాధాన్యత ప్రాతిపదికన 49 చోట్ల అవసరమని గుర్తించామని అందుకు రూ.6.32 కోట్లు అవసరమని, జిల్లా పరిషత్ కు ప్రతిపాదించామని వివరించారు. 44 గ్రామాల్లో 66 లీకేజీలను గుర్తించి అరికట్టడం జరిగిందని చెప్పారు. జల జీవన్ మిషన్ కింద 313 పనులు రూ.94.97 కోట్లతో చేపడుతున్నట్లు తెలిపారు. గుంటూరు జిల్లాకు, బాపట్ల జిల్లాలో కొంత భాగానికి ప్రకాశం బ్యారేజ్, నాగార్జున సాగర్ డామ్ నుండి ఉపరితల నీటి సరఫరాతో తాగు నీటిని కల్పించుటకు వాటర్ గ్రిడ్ తిపాదనలను రూ.7496 కోట్లతో తయారు చేసి సమర్పించాలని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అయితా నాగేశ్వర రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా విద్యా శాఖ అధికారి సి.వి. రేణుక తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అరాచక పాలన కొనసాగుతోందని – మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



**వినుకొండ మేజర్ న్యూస్ :** సోమవారం స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైయస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ PAC మెంబర్ లివినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆయన మాట్లాడుతూ... వినుకొండ నియోజకవర్గంలో ప్రజలు కనీసం స్వేచ్ఛగా శుభకార్యాలు కూడా చేసుకోలేని పరిస్థితి నెలకొంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ముస్లిం మైనార్టీకి చెందిన ఓ వివాహ వేడుక సందర్భంగా సంతోషంగా ఊరేగింపు నిర్వహిస్తుండగా, పోలీసులు అడ్డుకొని “జగన్ పాటలు వేయకూడదు” అని హెచ్చరించి, పెళ్లి మండపం దగ్గరే అరెస్టులు చేసి 11 మంది వైసిపి కార్యకర్తల పై 307 సెక్షన్ కింద కేసులు నమోదు చేయడం దారుణం అని మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పేర్కొన్నారు. రషీద్ హత్య కేసులో సాక్షులుగా ఉన్న వారిని పోలీసులు నిరంతరం బెదిరిస్తూ, చిన్న చిన్న సంఘటనలకే లక్ష్యంగా చేసుకుని అక్రమ అరెస్టులు, థర్డ్ డిగ్రీ హింసలు కొనసాగిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు. పోలీస్ స్టేషన్లో అన్యాయం జరిగినా, ఫిర్యాదు చేసేందుకు వెళ్తే వారిపైనే తిరిగి కేసులు పెడుతున్న సంస్కృతి వినుకొండలో పెరిగిందని విమర్శించారు. యాంటిసిపేటరీ బెయిల్ తీసుకున్నప్పటికీ, మైనార్టీ యువకుడు జాబీర్ను అక్రమంగా పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లి దారుణంగా కొట్టిన ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. దీనిపై న్యాయపోరాటం తో పాటు అవసరమైతే పోలీస్ స్టేషన్ల ముందు ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. వినుకొండ టౌన్ ఎస్ఐ సత్యనారాయణ, ఎస్ఐ బాలకృష్ణ, సీఐ ప్రభాకర్ రావు అన్యాయ ఆగడాలు ఎక్కువయ్యాయని, వారికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని తెలిపారు. వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలు రక్షణ కోల్పోయాయని, గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రక్షణ కల్పించిన ఆస్తులు ఇప్పుడు కూటమి నాయకులు గద్దల్లా ఆక్రమించుకుంటున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అవగాహన లేకుండా ఎలా జరుగుతున్నాయో ప్రశ్నించారు. అధికారులు గుర్తుంచుకోవాల్సింది ఏంటంటే అధికారం శాశ్వతం కాదు అని బొల్లా బ్రహ్మనాయుడు హెచ్చరించారు. తుఫాను కారణంగా మెంతా, అరటి, బొప్పాయి, మిరప, పత్తి, కంది పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, ఇది రాజకీయాలకు అతీతమైన బాధ్యత అని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి M.N.ప్రసాద్, ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షులు పి.ఎస్.ఖాన్, ఎంపీపీ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే జూలకంటి భరోసా..!

### – ప్రమాదంలో మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి 5 లక్షల బీమా చెక్కు అందజేత



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** వెల్దుర్తి మండలం, రచ్చమల్లపాడు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త కూరాకుల కాశమ్మ ప్రమాదంలో దుర్మరణం చెందగా, ఆమె కుటుంబానికి టిడిపి సభ్యత్వ బీమా పథకం కింద రూ.5 లక్షల నగదు చెక్కును మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ం పార్టీ కార్యకర్తల శ్రేయస్సు కోసం తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. కార్యకర్తల కోసం పార్టీ అమలు చేస్తున్న బీమా పథకాలు కార్యకర్తలకు భరోసానిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ల వద్ద మౌలిక వసతులు కల్పించాలి

### సిబ్బందిని ఆదేశించిన కమిషనర్



**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** అన్నక్యాంటీన్ల వద్ద మౌలిక వసతుల కల్పనలో జిఎంసి ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం ఆర్టీఓ ఆఫీస్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్లలో ఆహారం తీసుకునేవారికి ఏ ఇబ్బంది లేకుండా లైటింగ్, ఫ్యాన్ల ఏర్పాటు, ఎక్కడైనా మరమత్తులు ఉంటే వెంటనే చేపట్టాలన్నారు. పరిసరాల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధ్యాన్యత ఇవ్వాలన్నారు. ఈగలు, ఇతర క్రిమి కీటాకాలు రాకుండా డిస్ ఇన్ఫెక్షన్ చర్యలను మలేరియా సిబ్బంది చేపట్టాలన్నారు. అలాగే ఆహార సరఫరా అనంతరం ప్రాంగణం శుభ్రం చేయాలని అక్షయపాత్ర సిబ్బందిని ఆదేశించారు. ప్రతి రోజు ప్రభుత్వ నిర్దేశిత సమయంలో ఆహారం అందుబాటులో ఉండేలా, సమయ పట్టిక కనిపించేలా బోర్డ్ లను ఏర్పాటు చేయాలన్నారు.

# పి.యం.ఏ.వై గృహాలు వెంటనే పూర్తి చేయాలి - కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రధాన మంత్రి ఆవాస యోజన (పి.యం.ఏ.వై) గృహ నిర్మాణ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తో కలసి హౌసింగ్, గ్రామ, వార్డు సచివాలయం, ఉపాధి హామీ పథకం, రీ సర్వే, రెవెన్యూ అంశాలు, ఏపీ సీఆర్డీఏ అంశాలపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, మండలస్థాయి అధికారులు, మండల స్థాయి ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా జిల్లాకు నిర్దేశించిన గృహాల నిర్మాణాలను హౌసింగ్ అధికారులను సమన్వయం చేసుకుంటూ ఇళ్ళ నిర్మాణాల పెండింగ్ పనులు పూర్తి అయ్యేలా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. నిర్మాణాలు పూర్తి అయిన ఇళ్ళలో లబ్ధిదారులు నివసించేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రధాన మంత్రి అవాస్ యోజన 2.0 పథకం ద్వారా ఇళ్ళు నిర్మించుకోవటానికి ఆసక్తి ఉన్న వారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. గ్రామ / వార్డు సచివాలయాల ద్వారా తల్లికి వందనం, బయోమెట్రిక్ అప్డేషన్, చైల్డ్ ఆధార్, ఈకెవైసీ, కౌసలం సర్వేను పూర్తి చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలని, కార్యాలయం నుండి బయటకు వెళ్ళేటప్పుడు మూమెంట్ రిజిస్టర్ లో తప్పక నమోదు చేయాలన్నారు. పిల్లలకు ఆధార్ నమోదు చేయాలని, అలాగే ఆధార్ అప్ డేట్ చేయాలన్నారు. వలస వెళ్ళిన, చనిపోయిన వారి ఆధార్ లను తొలగించాలన్నారు. స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీని పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటటం, అవెన్యూ ప్లాంటేషన్, ఫౌడర్ ప్లాంటేషన్, పశువుల పాకలు నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. స్వామిత్వ ద్వారా గ్రామాల్లో జరుగుతున్న సర్వే పనులను వేగవంతం చేయాలన్నారు. యూరియా అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఫిర్యాదులపై మండల కమిటీలు దీనిపై విచారణ చేయాలన్నారు. ఇటీవల తుఫానుకు దెబ్బతిన్న పంటల నష్ట వివరాలపై రైతులు ఏమైనా అభ్యంతరలు వ్యక్తం చేస్తే తెలియజేయాలని సూచించారు. మండలాల లో తహసీల్దార్లు, యంపిడిఓ లు అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని తెలిపారు. రీ సర్వే, సీఆర్డీఏ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించి అధికారులకు సూచనలు అందజేశారు. ధాన్యం, పత్తి సేకరణ ప్రక్రియలో క్రియా శీలకంగా పనిచేయాల ని ఆదేశించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ.ఎన్ ఎస్.కె.ఖాజావలి, జెడ్.పి.సి.పి ఓ.జ్యోతి బసు, సీ.పీ.ఓ.శేషశ్రీ, డిపిఓ నాగసాయి కుమార్, హౌసింగ్ పీడీ ప్రసాదు, డ్వామా పీడీ శంకర్, ఐసీడీఎస్ పీడీ జ్ఞాన ప్రసూన, సోషల్ వెల్ఫేర్ డీ.డీ.యు. చెన్నయ్య, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గుంటూరులో గడువులోగా డ్రైవ్ ల నిర్మాణం పూర్తి చేయాలి - అధికారులను ఆదేశించిన కమిషనర్



**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలు నిర్దేశిత గడువు మేరకు, నాణ్యతా ప్రమాణాలతో జరిగేలా ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. సోమవా రం కమిషనర్ ఏటి అగ్రహారం మెయిన్ రోడ్, నగరంపాలెం, కుందుల రోడ్, బృందావన్ గార్డెన్స్, కృష్ణ నగర్, గుజ్జనగుండ్ల, ఎస్వీఎన్ కాలనీ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులను, రోడ్ల ఆక్రమణలను పరిశీలించి, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలోన పలు ప్రాంతాల్లో చేపట్టిన రోడ్లు, డ్రైన్ల నిర్మాణంలో తప్పనిసరిగా నాణ్యత పాటించాలని, నాణ్యత లేకుంటే సంబందిత ఎమినిటి కార్యదర్శి, ఏఈలదే భాధ్యత అని స్పష్టం చేశారు. ప్రధానంగా సిసి రోడ్లు, డ్రైన్లు ను నిర్దేశిత ప్రాసెస్ మేరకు క్యూరింగ్, నాణ్యత పాటించాలన్నారు. ప్రారంభించిన పనులను అసంపూర్తి ఉంటే ప్రజలు ఇబ్బందులు పడతారన్నారు. ఎస్వీఎన్ కాలనీ మెయిన్ రోడ్ లో రోడ్, డ్రైన్లపై ఉన్న ఆక్రమణలను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ఇస్కాన్ గుడి ప్రాంతాల్లో ప్రజల నుండి అందిన ఫిర్యాదుల మేరకు పర్యటించి, ఇళ్ల మధ్యలో ఉన్న ఖాళీ స్థలాలను శుభ్రం చేయించాలని, వర్షం నీరు నిలిచిన ప్రాంతాల్లో బెయిల్ అవుట్ చేయాలని ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంపాలెం రోడ్ లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి, ఉదయం మస్టర్ అనంతరం మెయిన్ రోడ్లను శుభ్రం చేయాలని, డివైడర్ వెంబడి చెత్త లేకుండా చూడాలని ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. పర్యటనలో పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తుఫాను బాధితులకు చేయూత



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ మండలం ఉమ్మడివరం గ్రామం ఎస్టి కాలనీ నందు మొంథా తుఫాన్ బాధితులకు అండగా నిలిచిన గ్రామ టిడిపి నేతలు సుమారు 50 కుటుంబాలకు 25 కిలోల బియ్యం మరియు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గరిమిడి సుబ్బయ్య, మాజీ సర్పంచ్ సన్నిబోయిన శ్రీనివాసరావు, గ్రామ టిడిపి మాజీ అధ్యక్షులు మక్కెన వెంకటేశ్వర్లు, టిడిపి సీనియర్ నాయకులు నేలపాటి వెంకటప్పయ్య, 5 వార్డ్ నెంబర్ గరిమిడి కొండలు, వీరగంధం పెద్ద వెంకటేశ్వర్లు, వీరగంధం చిన్న వెంకటేశ్వర్లు, ఆలకుంట కోటేశ్వరరావు,వీరగంధం రత్నబాబు, వీరగంధం రాంబాబు, గ్రామ టిడిపి యువ నాయకులు నేలపాటి శ్రీను, వీరగంధం సుబ్బారావు, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి వీరగంధం ప్రశాంత్ గ్రామ టిడిపి SC నాయకులు చిన్న అంకారావు, సుంకర చిన్న రామకోటి, కురుగంటి శ్రీనివాస్, మరియు ఈ కార్యక్రమంలో ఎస్టి కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## మొక్కజొన్న సాగుకు అనుకూల సమయం ఇదే

### మొక్కజొన్న, రబి వరిపై రైతులకు అవగాహన కల్పించిన శాస్త్రవేత్తలు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** రబీలో మొక్క జోన్నను అక్టోబరు 5 నుండి నవంబరు 15 మధ్య లో సాగు చేసుకోవాలని ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా.ఏం.నగేష్, ప్రధాన శాస్త్ర వేత్త (విస్తరణ) డా.పి.వి.సత్యగోపాల్ లు తెలిపారు. మంగళవారం గ్రామీణ అవగాహన కృషి అనుభవ పథకం లో భాగంగా ముప్పాళ్ళ మండలం నార్నెపాడు గ్రామంలో ఆచార్య యన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయా వ్యవసాయ కళాశాల, విద్యార్థినులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏవో శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సాగింది. ఈ సందర్భంగా రబీ, మొక్క జొన్న సాగు పై రైతు శిక్షణా కార్య క్రమానికి వారు పాల్గొని రైతులకు రబీయొక్క జొన్న సాగు లో పాటించ వలసి న మెళకువలను తెలియజేశారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు పొందవచ్చునని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి శేషుబాబు, విద్యార్థినులు ఎం.సబిత, జీ.జ్యోత్స, ఎస్.కే.జుకీర, బి.వేమ, ఏం.నిఖిత, కె.పూర్ణిమ లు ఉత్సాహంగా కార్యక్రమాన్ని నిర్వహించారు, దాదాపు 50 మంది నార్నపాడు రైతులు పాల్గొని తమసందేశ లను శాస్త్రవేత్తల ను అడిగి తెలుసుకున్నారు.

## చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తకాలు, ఫీజులు పంపిణీ





**గుంటూరు, విద్యమేజర్ న్యూస్ :** ఎమ్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు పుస్తకాలు, స్కూల్ డ్రెస్, ఫీజులు శ్రీ సాయి రెడ్డి గ్రూప్ అధినేత, ఎం ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మైలాపూర్ రాజేష్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అక్టోబర్ 2న గుంటూరు జిల్లా రెడ్డి అభివృద్ధి సంఘం అధ్యక్షుడిగా రాజేష్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆర్.సి.డి.ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సురేందర్ రెడ్డి కి, జాతీయ కన్వీనర్ వెంగల్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్, డిసెంబర్ లోపు జిల్లాలో పంచాయతీల స్థానం నుండి కార్పొరేషన్ వరకు సొసైటీలో 300 నుండి 450 వరకు సభ్యులను ఆర్.సి.డి.ఎస్ లో ఎన్నుకోవచ్చునని తెలిపారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పురస్కారం అందుకున్న మున్సిపల్ కమిషనర్ చంద్రబోస్




**వినుకొండ మేజర్ న్యూస్ :** ఇటీవల సంభవించిన మొంథా తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు వినుకొండ మున్సిపాలిటీ మరియు పరిసర ప్రాంతాల యందు జనజీవనానికి ఇబ్బందులు లేకుండా మరియు ముంపుకు గురైన ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి సరైన సమయంలో సహాయ సహకారాలు అందించుటలో ప్రతిభ చూపిన మునిసిపల్ కమీషనర్ ఎం సుభాష్ చంద్రబోస్ పల్నాడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పురస్కారం అందుకోవడం జరిగినది.

## పోషణ అవగాహన పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్



**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** ఐటీసీ మిషన్ సునేహర కల్ (ఐటీసీ మిషన్ సునెహెరా కాల్) సౌజన్యంతో మహిళా, శిశు అభివృద్ధి శాఖ రూపొందించిన పోషణ అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సోమవారం ఆవిష్కరించారు. సమతుల ఆహారం, ఐరన్, ఫోలిక్ యాసిడ్ వినియోగం, గర్భిణీలు, పాలిచ్చే తల్లుల పోషణ, చిన్న పిల్లల ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు వంటి అంశాలపై అవగాహన పెంచడానికి పోస్టర్లను రూపొందించడం జరిగిందని చెప్పారు. పోషణలో ప్రతి కుటుంబం చైతన్యవంతం కావడం సమాజ ఆరోగ్యానికి కీలకమని అన్నారు. ఈ పోస్టర్లు గ్రామ స్థాయిలో అవగాహన కల్పించేందుకు ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, మహిళ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ పి.పి.జి ప్రసూన, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి విజయ లక్ష్మి, ఐటీసీ ప్రోగ్రామ్ మేనేజర్ నారాయణ, మహిళ శిశు సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అధిక వర్షాల పట్ల రైతు సోదరులు అప్రమత్తంగా ఉండాలి...

**తెనాలి, మేజర్ న్యూస్ :** అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని రైతు సోదరులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి కే సుధీర్ బాబు అన్నారు. తీసుకోవలసిన జాగ్రత్తలను ఆయన రైతు సోదరులకు వివరించారు. పొట్ట దశలో వరి పైరు నీటి ముంపుకి గురైతే పొలములో ముంపు నీటిని వీలైనంత త్వరగా బయటకు పంపించాలన్నారు. వర్షానికి, గాలులకు వాలిపోయిన పైరును నాలుగైదు దుబ్బులు చొప్పున కలిపి కట్టి పైరుని నిలపెట్టాలన్నారు. అలా పైకి కట్టిన చేనుకు పొడ తెగులు ఆశించే అవకాశం ఎక్కువగా ఉన్నందున దీని నివారణకు ప్రోపికొనజోల్ 1మి.లీ. లేక వాలిడామైసిన్ 2మి.లీ. లేక హెక్సాకొనజోల్ 2మి.లీ. లీటరు నీటికి కలిపి దుబ్బులు తడిచేలా పిచికారీ చేయాలి సూచించారు. వరి పొలంలో అధిక నీటి ప్రవాహము తరువాత సుడి దోమ ఆశించే అవకాశం ఎక్కువ. ఉన్నందున దోమ ఉధృతి ఎక్కువైనప్పుడు దోమ నివారణకు 2bమి.లీ. ఇగోఫెనాన్స్ లేదా 1.5గ్రా. ఎసిపేట్ లేదా 0.25మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ లేదా 0.20గ్రా. థయోమిథోక్సామ్ లేదా 0.25గ్రా. ఫైనెటోప్యలాన్ లేదా 1.6మి.లీ. లిప్రొఫ్యూజిన్ లేదా 0.6మి.లీ, పైమెట్రోజన్ లేదా 2.2మి.లీ. మోనోక్రోటోఫాస్ చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని కోరారు. వరి పంట కోత దశలో వర్షాల వలన గింజలు మొలకెత్తకుండా కోతకు ముందు వర్షాలు వస్తే వరి వెన్నుల మీద ఐదు శాతం ఉప్పు నీరు (లీటరు నీటికి 50 గ్రా, ఉప్పును కలిపి) పిచికారీ చేయాలనీ అన్నారు. పైరు పనల మీద తడిస్తే ఉప్పు ద్రావణాన్ని (లీటరు నీటికి 50 గ్రా. ఉప్పు) వెన్నులపై పిచికారి చేయాలి లేదా ఎకరానికి 10-15 కిలోల మెత్తటి ఉప్పును పనలపై చల్లాలి. ఇలా చేస్తే 10-15 రోజుల వరకు గింజలు పాడవ్వకుండా ఉంటాయని తెలిపారు. రైతులు జాగ్రత్తలు తీసుకొని తమ పంటను కాపాడుకోవాలని ఆయన కోరారు.

**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్యలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న నియోజకవర్గాల ఇన్చార్జ్ (ఆర్సీ) గా పనిచేసేందుకు విలేకరులు కావలెను. వాటిలో నరసరావుపేట, వినుకొండ, పొన్నూరు, తెనాలి, తాడికొండ, మంగళగిరి చిలకలూరిపేట, పెద్దకూరపాడు మండలాల నుంచి దాచేపల్లి విలేకరులు కావలెను. సంప్రదించేందుకు

**ఎన్.లక్ష్మినారాయణ**

(రీజనల్ మేనేజర్), ఫోన్ నెం 63011 07116

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116